
17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,31 మార్చి 2024


# నల్లమద్ది చెట్టు నుండి ‘జల ధార’

## - గుర్తించిన అటవీశాఖ సిబ్బంది




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఏజెన్సీ డివిజన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో నల్లమద్ది చెట్టు నుండి ‘జల ధార’ రావడాన్ని అటవీశాఖ సిబ్బంది గుర్తించారు. ఈ విషయాన్ని అటవీ అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత చెట్టు వద్దకు వెళ్ళి పరిశీలించారు. ఈవిషయం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో చెట్టు నుండి ‘జల ధార’ పడటం ఏజెన్సీ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలోని పాపికొండలు అభయారణ్యం పరిధిలోని కింటుకూరు అటవీప్రాంతంలో బేస్ క్యాంప్ పరిశీలనకు వెళ్లిన అటవీ శాఖ సిబ్బంది నల్లమద్ది చెట్టు నుండి నీరు కారడాన్ని గమనించి, ఈవిషయాన్ని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం చెట్టు నుండి నీరు కారుతున్న ప్రదేశంలో కత్తితో కన్నం చేయగా నీరు పైపు నుండి వచ్చినట్టుగా తన్నుకు రావడం విశేషం. ఈవిధంగా చెట్టు నుండి సుమారు 20 లీటర్ల నీరు రావడాన్ని అటవీ సిబ్బంది గుర్తించారు. చెట్టు తొర్రల్లో నిల్వ ఉన్న వర్షపు నీరు ఈ విధంగా కారి ఉంటుందని కొంతమంది చెబుతున్నా, ఇదంతా కాల మహిమని మరికొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలోనూ ఈవిధంగా చెట్టు నుండి నీరు, పాలు కారుతున్న సంఘటనలు వెలుగు చూసాయి.

## కోనసీమ తిరుపతిలో ..

# భక్తుల నిలువు దోపిడీ



- గాడి తప్పిన పర్యవేక్షణ
- దోపిడీదారుల ఆధీనంలో ఆలయం
- యధేచ్ఛగా స్టీల్.. ఇత్తడి ప్లేట్లతో దేవుడికే శఠగోపం
- తూతూ మంత్రంగా ఆలయ కార్యనిర్వహణాధికారి విధులు
- ఆలయంలో ఎన్నికల నియమాలు ఉల్లంఘన




**కోనసీమ తిరుపతి వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో కొందరు ఉద్యోగులు, అర్చకులు జతకట్టి యధేచ్ఛగా దోపిడీ చేస్తున్నారు. గర్భగుడిలో భక్తుల నుంచి కానుకలు దొరికింది దొరికినట్లుగా కొందరు అర్చకులు దోచుకుని పంచుకుంటున్నారు. ఇటీవల వాడపల్లి వేంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రాము సత్యనారాయణ గ్రేడ్ వన్ ఆలయంగా ఆదేశాలు జారీ చేయడంతో... ఉప కమిషనర్ స్థాయి అధికారి పర్యవేక్షణలోఆలయంలోఅవినీతిఅక్రమాలకు గర్భగుడి లో భక్తుల నిలువ దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని భక్తులు ఆనందం వ్యక్తంచేశారు. కానీఅందుకు విరుద్ధంగా అధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది , ఆలయ అర్చకులు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నా పట్టించు కోని పరిస్థితులుఏర్పడ్డాయి.. ఇకనైనా ఉన్నతాధికారులు ఈఅవినీతి అక్రమాలపై ఘూపెట్టి..అడ్డుకట్టవేయాలనిభక్తులు,గ్రామస్తులు కోరుతున్నారు.కోనసీమ తిరుపతిలో భక్తుల నిలువు దోపిడీ.. ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం..**

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

ఆత్రేయపురం కోనసీమ తిరుపతిగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయంలో అధికారుల పర్యవేక్షణ గాడి తప్పిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో వాడపల్లి పుణ్యక్షేత్రం అంతరాలయంలోనూ బయట భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. శనివారం హౌసింగ్ బోర్డ్ చైర్మన్ షర్మిలారెడ్డికి ఆలయ అధికారులు సిబ్బంది ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి ఉత్తర ద్వార దర్శనం చేయించడం, ఆలయ ప్రాంగణంలో ఏడు ప్రదక్షిణలు చేయడం పట్ల ఎన్నికల నియమావళి నిబంధనల అమలు తీరును అపహాస్యం చేస్తుంది. ఇటీవలవాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ గ్రేడ్ వన్ ఆలయంగా గుర్తించడంతో ఉప కమిషనర్ స్థాయి పర్యవేక్షణలోకి వెళ్ళింది.గతనెలలో ఆలయానికి ఉపకమిషనర్ నియమితులయ్యారు. కమిషనర్ పర్యవేక్షణలో ఆలయంలో అవినీతి అక్రమాలకు గర్భగుడిలో భక్తుల నిలువ దోపిడీకి అడ్డుకట్ట పడుతుందని భక్తులు ఆశించారు. కానీ అందుకు విరుద్ధంగా అధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది, ఆలయ అర్చకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గర్భగుడిలో అర్చకులు భక్తుల నుండి ఎటువంటి బహుమతులు స్వీకరించరాదు కానీ అందుకు విరుద్ధంగా ఆలయ గర్భగుడిలో భక్తులు నుంచి ఆలయ అర్చకులు 3 స్టీల్ ప్లేటులు ద్వారా భక్తుల నుంచి బహుమతులు సేకరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఉచిత దర్శనం క్యూ వద్ద 2 ఇత్తడి ప్లేట్‌లతో బహుమతులు స్వీకరించి ఆలయఅర్చకులుస్వామివారిహుండి ఆదాయానికి గండి కొడుతున్నారు. దీంతో హుండీ ఆదాయం తగ్గుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అలాగే ఆలయ అర్చకులు ఇత్తడి ప్లేటులో అధిక బహుమతి వేసిన భక్తులకు గోత్రనామాలతో సహా పూజలు నిర్వహిస్తుండగా సామాన్య భక్తులను ఆలయ అర్చకులు చిన్న చూపు చూస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతరాలయ టోకెన్ తీసుకున్న భక్తులకు నిష్టతో గోత్రనామాలు చదివి ఆశీర్వదించవలసి ఉంది.అయితే అందుకు విరుద్ధంగా అర్చకులు ఇత్తడి ప్లేట్లో భక్తులు ఎంత బహుమతి చేస్తున్నారనే దాని మీదే దృష్టి సారిస్తున్నారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. గంటగంటకు ఇత్తడి ప్లేట్లో వచ్చిన కానుకలను తీసుకెళ్లడానికి చూపించే శ్రద్ధ ఆలయ అర్చకులు భక్తుల గోత్రనామాలు చదవడంపై చూపించడం లేదని భక్తులు ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. అలాగే వేద పండితుల ఆశీర్వచనం కోసం 1116 టోకెన్ తీసుకునే భక్తుల వద్ద నుంచి ఆలయ అర్చకులు ఎటువంటి బహుమతులు తీసుకోకూడదని నిబంధన ఉంది. కానీ అందుకు విరుద్ధంగా వాడపల్లి ఆలయ వేద పండితులు వేద మంత్రాలు ఆశీర్వచనం తీసుకునేందుకు వచ్చిన భక్తుల నుంచి ఇత్తడి ప్లేట్లతో బహుమతులు స్వీకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వాడపల్లి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులకు పంపిణీ చేస్తున్న పులిహోర కూడా నాసిరకంగా ఉంటుందని దీనిపై పర్యవేక్షణ కొరవడిందని ఆరోపణ వినిపిస్తున్నాయి.అలాగే విఐపి దర్శనం చేసుకునే భక్తులు వద్ద నుంచి, ఆలయ సిబ్బంది భక్తుల దగ్గర నుంచి స్వీకరించిన లడ్డు ప్రసాదం కౌంటర్ టోకెన్లను అక్కడికి అక్కడే చింపి క్రింద పడేయాలి కానీ అందుకు విరుద్ధంగా కొందరు సిబ్బందిటికెట్లను రీసైకిలింగ్ చేస్తున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఇటీవల ఆలయ ఉప కమిషనర్ ఆ ఇంటి దొంగలను స్వయంగా గుర్తించి మొదటి నేరంగాక్షమించి వదిలేసినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. వేసవి కాలం కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు కనీసం వసతులు ఏర్పాటు చేయకపోవడంతో కొందరు భక్తులు ఆలయ ప్రాంగణంలోకళ్ళుతిరిగిపడిపోయిన సంఘటనకూడాచోటు చేసుకోవడం ఆలయంలో పర్యవేక్షణ తీరుకు అద్దం పడుతుంది. ఇప్పటికైనా ఆలయ ఉపకమిషనర్ పూర్తిస్థాయిలో పర్యవేక్షణపై దృష్టి పెట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుని సరైన వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

## పట్టుచీరల పట్టివేత

- 620 పట్టు చీరలు, 2.60లక్షల విలువ



**గోపాలపురం,మేజర్‌న్యూస్:** గోపాలపురం మండలం జగన్నాధపురం గ్రామా సివారులో ఏర్పాటు చేసిన అంతర రాష్ట్రచెక్పోస్ట్ వద్ద భారీగా పట్టు చీరలు పట్టుబడ్డాయి.ప్రయివేటు బస్సులో హైదరాబాద్ నుంచి వైజాగ్ ఎటువంటి పత్రాలు లేని ఈ చీరలు తరలిస్తున్నట్లు గోపాలపురం పోలీసులు తెలిపారు. పోలీసులు తనిఖీలు బయటపడ్డ సూమారు 620పట్టుచీరలనుసీజ్‌చేశారు.వీటివిలువ రూ.2.60 లక్షలు అని పోలీసులు పేర్కొన్నారు. ఇవి ఎవరివి, ఎవరి వద్ద నుంచి ఎవరి వద్దకు వెళుతున్నాయి అనే దానిపై దర్యాప్తు చేస్తున్నట్లు దేవరపల్లి సీఐ తెలిపారు.

## పంట పొలాలకు సాగునీరు అందించాలి

- నీరు అందక నష్టపోయిన పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి
- వేసవిలో త్రాగునీరుకి అంతరాయం లేకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి
- భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ (ఆర్‌సిపిఐ) డిమాండ్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డివిజన్ కార్యదర్శుల సమావేశం బి.యేసు అధ్యక్షతన కాకినాడ ఆర్‌సిపిఐ పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది,ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పార్టీకార్యదర్శి ముత్తాబత్తుల నాగమణి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల పంట పొలాలకు సకాలంలో సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారని, తక్షణమే సాగునీరు అందించేవిధంగాప్రభుత్వం చర్యలు చేపట్టాలని, సాగునీరు అందక నష్టపోయిన పంటకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వేసవిలో అంతరాయం లేకుండా త్రాగునీరు అందించే విధంగాచూడాలనిప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శులు శివకోటి రాజు,దృ్మ,కె.వి.రెడ్డి,ప్రసాద్,వి.మంగా,మరియుబి.విష్ణు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి శెట్టిబలిజ ప్రతినిధుల అంతర్గత సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ మెయిన్ రోడ్‌లో గల సరోవర పోర్టికో హెటల్ నందు ఈ నెల 26న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు రెడ్డి రామ పళ్ళంరాజు అధ్యక్షతన జరిగిన కాకినాడ జిల్లా స్థాయి శెట్టిబలిజ ప్రతినిధుల అంతర్గత సమావేశం వివరాలు మరియు సమావేశంలో ప్రతినిధులు తీసుకున్న నిర్ణయాలు, శనివారం ముఖ్యమైన ప్రతినిధులు మరియొకసారి సమావేశమై అంతర్గత సమావేశ నిర్ణయాలను రాజకీయ పార్టీలకు మీడియా ద్వారా తెలియపరచాలని నిర్ణయించి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ అంతర్గత సమావేశమునకు జిల్లాలోని అన్ని ప్రాంతములు నుండి సుమారు 400 మంది ప్రతినిధులు హాజరై, వారి అభిప్రాయములను తెలియజేశారు. ఈ సమావేశమునకు కో-కన్వీనర్లు గా వ్యవహరించిన కాకినాడ జిల్లా శెట్టిబలిజ సంఘం అధ్యక్షులు చొల్లంగి వీరబాబు మరియు జిల్లా బిసి అసోసియేషన్ అధ్యక్షులు వాసంశెట్టి భీమరాజు లకు ఈ సమావేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.కాకినాడ జిల్లాలో రమారమి 3 లక్షల పైచిలుకు ఓటర్లు కలిగివున్న మా సామాజిక వర్గానికి ఈ జిల్లాలో అధికార లేదా ప్రతిపక్ష కూటమి పార్టీలు టికెట్ల కేటాయింపులో ఎటువంటి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ ఇప్పటికైనా అన్ని పార్టీలు దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని సమావేశం కోరింది. లేనిపక్షంలో పార్టీలకు తగిన గుణపాఠం చెప్పగలమని తీర్మానించడం అయినది. లేనిపక్షంలో కాకినాడ రూరల్ నియోజక వర్గంలో 75,000 పైచిలుకు ఓటర్లు కలిగిన మా సామాజిక వర్గం నుండి ఐకమత్యంగా ఒక ఇండిపెండెంట్ అభ్యర్థిని పోటీలో నిలబెట్టి గెలిపించుకునే సత్తా ఈ సామాజికవర్గానికి ఉన్నదని రుజువు చేసే దిశగా మా సామాజిక వర్గం కృషి చేయగలదని పార్టీలకు హెచ్చరిక చేస్తూ అతి త్వరలో కార్యాచరణ ప్రకటించగలమని నిర్ణయించడమైనదని సమావేశంలో తెలియజేశారు. ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న దృష్ట్యా ఈ సమావేశంలో మెజారిటీ సభ్యుల సూచనల మేరకు ఎటువంటి బహిరంగ సభలు నిర్వహించరాదని సామాజికవర్గ ప్రతినిధులు నిర్ణయించారు. ఈ పత్రిక సమావేశానికి గుబ్బల వెంకటేశ్వరావు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, కడలి ఈశ్వరి మొదలైన వారు హాజరైనారు.

# మాజీ ఎమ్మెల్యే వర్మకు తగిన ప్రాధాన్యతనిస్తా...

-జనసేన అధినేత పవన్ కళ్యాణ్
-పిఠాపురంలో ప్రారంభమైన పవన్ ఎన్నికల శంఖారావం
-పర్యటనకు ప్రణాళిక లేక ట్రాఫిక్‌తో ప్రజల ఇక్కట్లు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** టిడిపి అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఎస్ ఎన్ వర్మ కు తగిన ప్రాధాన్యతను ఇస్తామని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తెలిపారు. పిఠాపురం నుంచి ఎన్నికల శంఖారావానికి పవన్ శ్రీకారం చుట్టారు. మొదటగా గొల్లప్రోలు వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్ వద్దకు చేరుకున్న పవన్ కు కాకినాడ జనసేన పార్లమెంట్ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్, కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ, పెద్దాపురం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మల బాబు, టిడిపి నాయకులు అల్లవరపు నగేష్, పలువురు బిజెపి నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో జనసైనికులు చేరుకుని పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికారు. ఎలిపెట్ట వద్ద నుంచి పవన్ నేరుగా మాజీ ఎమ్మెల్యే వర్మ స్వగ్రామం పి. దొంతమూరు వెళ్లివర్మను పలకరించి పూల బొకే ఇచ్చి అభినందించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఎన్నికల ఇంఛార్జి సుజయ కృష్ణ రంగారావు, మాజీ ఎమ్మెల్యే వర్మ పవన్ కళ్యాణ్ తో గంటకు పైగా ఎన్నికల ప్రచారాంశాలు, వ్యూహంపై చర్చించినట్టు తెలుస్తోంది. ఈ సందర్భంగా అక్కడికి భారీ సంఖ్యలో చేరుకున్న వర్మ అభిమానులకు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. వర్మ తన కోసం అసెంబ్లీ సీటును త్యాగం చేశారని,ఆ త్యాగాన్ని తాను ఎప్పుడు మర్చిపోలేనని, వర్మకు కూడా తాను అదే స్థాయిలో ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. వర్మ మాట్లాడుతూ... పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తానని అన్నారు. అనంతరం పవన్ పిఠాపురం మండలం కుమారపురం గ్రామంలో తాను బస చేసిన ప్రాంతానికి వెళ్లారు.

**–పర్యటనకు ప్రణాళిక లేక అంతా అయోమయం :**

పవన్ కళ్యాణ్ పర్యటనకు సరైన ప్రణాళిక లేకపోవడంతో ప్రజలు, ఆలయాలకు వచ్చే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముందుగా ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం... పిఠాపురం పట్టణంలోని పాదయా ఆలయంలో పూజలు చేస్తారని,అనంతరం కర్ణాటక గ్రామంలో బషీర్ బీబీ ఆలయానికి వెళ్తారని, పట్టణంలో గల వి చర్చిలో ప్రార్థన నిర్వహిస్తారని షెడ్యూల్ ప్రకటించారు. అందు తగినట్టుగా పోలీసులు సైతం ట్రాఫిక్ ఇబ్బందు లేకుండా, పాదగయ,శ్రీపాదవల్లభ ఆలయాల వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేశారు. ఈ ఆలయాల వద్దకు జనసైనికులు సైతం భారీగా చేరుకున్నారు. కానీ ఈపర్యటనలు జరగకపోవడంతో జరుగుతుందో తెలియక జన సైనికులు అయోమయానికి గురయ్యారు.

# చేబ్రోలులో వారాహి విజయభేరి బహిరంగ సభ



**గొల్లప్రోలు,మేజర్‌న్యూస్:** గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో శనివారం రాత్రి టిడిపి బిజెపి జనసేన పార్టీలు నిర్వహించే వారాహి విజయభేరి బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వారాహి విజయభేరి బహిరంగ సభలో జనసేన టిడిపి బిజెపి పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఇలా ప్రసంగించారు పిఠాపురం ప్రజలు కోరిక మేరకు పిఠాపురం అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్నానని ఇక్కడ ప్రజలు నన్ను ఆశీర్వదించాలని చేబ్రోలు బహిరంగ సభ నుండి కోరార్ నాలాంటి వాడు అసెంబ్లీకి వెళితే జగన్మోహన్ రెడ్డి లాంటి వాడికి తీరని నష్టం ఏర్పడుతుందన్నారు ప్రజలకు మాత్రం మేలు జరుగుతుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన సైనికులకు ప్రజలకు సూచించారు రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డికి 151 యొక్క శాసనసభ స్థానాలను ప్రజల అప్పగిస్తే ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని గంజాయి హెరాయిన్ లాంటి మత్తు పదార్థాలకు అడ్డాగా మార్చారని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ప్రభుత్వశాఖలలో ఖాళీలను భర్తీచేయడం జరుగుతుందన్నారు. అలాగేపిఠాపురం నియోజక వర్గంలో మత్స్యకార తీర ప్రాంతానికి సరైన భద్రత కల్పిస్తానన్నారు యువతీ యువకులకు చక్కటి భరోసా కల్పించి పిఠాపురం నియోజక వర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని చేబ్రోలు వారాహి విజయభేరి బహిరంగసభ నుండి ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ వెంట పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ ఎస్వీఎస్ఎన్ వర్మ పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జ జనసేన పార్టీ కకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగెళ్ళ ఉదయ శ్రీనివాసు జనసేనపార్టీనాయకులు మాజీ ఎంపీపీ కురుమళ్ళ రాంబాబు జనసేన పార్టీ తాలాటం కోఆర్డినేటర్ సత్య పరలరాజా మళ్లీ రెడ్డి గంగా భవిరిశెట్టి రాంబాబు పెనక వెంకట్రావు తదితర జనసేన టిడిపి పార్టీ నాయకులు పాల్గొని జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి బహిరంగ సభను విజయవంతం చేశారు. అంతకుముందు శనివారం మధ్యాహ్నం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాదు నుండి ప్రత్యేక హెలికాప్టర్లో బయలుదేరి గొల్లప్రోలు బాయ్స్ హై స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన హెలి ప్యాంట్‌లో భారీ భద్రతా మధ్య దిగారు అనంతరం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎస్వీఎస్ఎన్ వర్మను తన సొంత గ్రామందొంతమూరువర్మ స్వగృహంలో కీలక బేటి అనంతరం రాత్రి 9 గంటలకు చేబ్రోలు వారాహి విజయభేరి బహిరంగ సభకు చేరుకున్నారు.

## యేసు క్రీస్తు పునరుద్దాణుడు - రిక్కీ గూటం

- ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో రన్‌ఫర్ జీసస్




**కాకినాడ, మేజర్ న్యూస్** యేసు క్రీస్తు మరణం గెలిచి తిరిగి లేచిన పునరుద్దాణుడు అని ఏఐసీసీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బ్రదర్ రిక్కి గూటం అన్నారు. యేసు క్రీస్తు పునరుద్దారణ దినోత్సవం పురస్కరించుకొని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో కాకినాడ నగరంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమం ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు బ్రదర్ రిక్కీ గూటం, పాస్టర్ ఫెలోషిప్ నాయకులు రెవ. జోషప్ బెన్ని, బిషప్ జ్యోతి కుమార్ రెడ్డి విలియమ్స్, స్టీఫెన్ ఆనంద్, ప్రారంభం ప్రార్థన అనంతరం రన్ ఫర్ జీసస్ కో-ఆర్డినేటర్లు బ్రదర్ రిక్కీ గూటం, అంకిత్ రెడ్డి జెండా ఊపి రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

భానుగుడి నుండి ప్రారంభమైన ఈ రన్ టూ టౌన్, విజయలక్ష్మి హాస్పిటల్ మీదుగా టౌన్ హాల్, ఎస్ఆర్ఎంటి ఫంక్షన్ హాల్ మీదుగా త్రీ టౌన్ పోలీసు స్టేషన్, కల్పనా సెంటర్ మీదుగా ఆనంద భారతికి చేరుకుంది. అనంతరం ఏఐసీసీ అధ్యక్షుడు రిక్కీ గూటం, ఏపీ పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు జోసఫ్ బెన్నీలు మాట్లాడుతూ మానవాళి పాపపరిహారార్థం ఏసుక్రీస్తు మరణించి మూడో రోజు తిరిగి లేచారని పురస్కరించుకొని రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కాకినాడ నగరంలో గత 15 సంవత్సరాలుగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని క్రైస్తవ సంఘాల నాయకులు సంఘ సభ్యులు, యూత్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏసుక్రీస్తు జీవిత కాలం అంతా త్యాగం దయ మాదిరిగా చూపించారన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గం అందరకి ఆదర్శప్రాయం కావాలన్నారు. రన్ ఫర్ జీసస్ నిర్వహించడం వలన మత సామరస్యానికి అద్దం పడుతాయన్నారు. పునరుత్థానుడైన ఏసు క్రీస్తును స్తుతిస్తూ కుల, మతాలకు ఆతీతంగా వేలాది మంది ఈ రన్ ఫర్ జీసస్‌లో పాల్గొనటం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, వివిధ క్రైస్తవ సంఘాల నాయకులు, క్రిస్టియన్ ఇనిస్టిట్యూట్ అధినేతలు, సీషోర్ మాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు రెవ. పరిమి ఇస్సాకు, విలియమ్స్, స్టీఫెన్ ఆనంద్, సామ్యూల్ జోసఫ్, దడాల జాషువా గిరి, క్వీన్ మార్గరెట్, కెటిసి సుమలత, కృపావరం, మోజెస్ బెన్ని, విజయ్ కుమార్, ఛార్లెస్ విలసన్స్, ప్రవీణ్ బెన్నీ, ఉత్తేజ్, మూర్తిరాజు, పాల్ రాజు, అనూష్, పలుహాస్పిటల్ యాజమాన్యాలు, సిబ్బంది,ఆయా సంఘాల సభ్యులు,వివిధ సంస్థల విద్యార్థినీవిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు సాయం



**చింతూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని మల్లేతోట గ్రామంలో గురువారం ఐదిళ్లు అగ్ని ప్రమాదానికి గురయ్యి, ఏడు కుటుంబాల వారు నిరాశ్రయులయ్యారు. వారికి మండల బిజెపి అధ్యక్షులు డి.వి.ఎస్.ఎస్. రమణారెడ్డి (చిట్టిబాబు) శనివారం ప్రతి కుటుంబానికి బిందెలు, ప్లేట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియం కన్నారావు, సవలం వీర్రాజు, కట్టబోయిన కృష్ణ, జోగయ్య, మల్లయ్య బుచ్చిరాజు, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పైలా రామకృష్ణ మృతికి సంతాపం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ మున్సిపాలిటీలో 1980వ దశకం నుండి మున్సిపల్ చైర్మన్ జ్యోతుల సీతా రామమూర్తి పాలకవర్గం నందు అప్పటి ఎమ్మెల్యే ముత్తా గోపాలకృష్ణ హయాంలోను రేచర్లపేటకు వార్డు ప్రతినిధిగా విశేష సేవలందించిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పైలా రామకృష్ణ మృతి చెందిన విషయం విచారకరమని పౌర సంక్షేమ సంఘం సంతాపం ప్రకటించింది. ఎన్.టి. రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించిన కాలంలో పైలా రామకృష్ణ స్థానిక దళిత సామాజికవర్గాల నుండి క్రియాశీలక పాత్ర వహించిన నాయకుడని పౌర సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. రేచర్లపేట రాజకీయ చరిత్రలో ఆయన జీవితం ఎన్నటికీ చెరగని అధ్యాయమన్నారు. అనారోగ్యం కారణంగా అంతిమ శ్వాస విడిచిన ఆయన ఆత్మకు శాంతి కలగాలని నివాళి ఘటించారు.

# బీ.సీ.ల ప్రగతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- జయహెూ బీసీ సమావేశంలో తెలుగుదేశం పార్టీలో భారీగా చేరికల

- పార్టీ కండువా వేసి ఆహ్వానించిన కొండబాబు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** బీసీలకు వెన్నుదన్నుగా ఆనాడు ఎన్టీఆర్ చంద్రన్న నిలిచి బీసీల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడితే, బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఐదేళ్ల కాలంగా బీసీలను మోసం చేసి పాలన సాగించాడని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక 10వ డివిజన్‌దుమ్ములపేట ప్రాంతం నందు శనివారం జయహెూ బీసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తుమ్ములపేట ప్రాంతానికి చెందిన జాంతాడు యూత్ ఆధ్వర్యంలో సుమారు 150 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి పార్టీ కొండ వేసి వనమాడి కొండబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కొండబాబు డివిజన్లో పర్యటించి సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కుల వ్యవస్థ వల్ల అణిచివేయబడిన అన్ని వర్గాల ప్రజల కోసం పోరాడిన మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో, శ్రమతోనే ప్రగతి సాధ్యమని నమ్మి బీసీల ఎదుగుదలే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్, చంద్రబాబు సారధ్యంలో బీసీ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి బీసీల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని, మత్స్యకార, వాల్మీకి, బోయ, రజక, నాయి బ్రాహ్మణ, చేనేత, యాదవ, గీత కార్మిక కులాలకు ఆదరణ పథకం ద్వారా కుల వృత్తిదారులకు కులవృత్తి పనిముట్లు అందించి, బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ వర్గాలకు సబ్సిడీ రుణాలు అందించి ఆదుకోగా, నేడు జగన్ రెడ్డి బీసీ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీరం చేసి, గత తెలుగుదేశం ప్రభుత్వం అందించిన 30 సంక్షేమ పథకాలను రద్దు చేసి బీసీలకు వెన్నుపోటు పొడిచాడని, బిసి వర్గాలను మోసం చేసిన జగన్ రెడ్డిని ఆంధ్ర రాష్ట్రం నుండి తరిమికొట్టి బీసీలకు వెన్నుదన్నుగా నిలిచిన తెలుగుదేశం ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి బీసీ వర్గాలు ఏకతాటిపై నిలిచాయని, దుమ్ములపేట ప్రాంతానికి గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైసీపీ ప్రభుత్వ పాలనలో దుమ్ములపేట ప్రాంతం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని దుమ్ములపేట ప్రాంతం మరింత అభివృద్ధికి నేడు అనేక కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో దుమ్ములుపేట జాంతాడుయూత్ పెమ్మాడి బుజ్జి,మైలపిల్లి మసేను, పెమ్మడచందర్రావు,గద్దేపల్లి సత్తిబాబు, మైలు సోమేలు, ముమ్మిడి దానయ్య, ముమ్మిడి సత్తిబాబు, తిరిది మందియ్య, తాతారావు, డివిజన్ నాయకులు ఎరుపిల్లి రాము, మూగు రాజు, చోడిపిల్లి సతీష్, మోస దానమ్మ, పేతురు, కొంద్రు తాతారావు, చోడిపిల్లి ప్రేమ్, తిరిది ఎల్లయ్యమ్మ, మూగు చిన్ని, కోమటి మసేనమ్మ, అమూల్య, చోడుపిల్లి సత్య, రాజేశ్వరి, మోస విజయ్ కుమార్, అప్పారావు, సింహాద్రి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గేట్-2024లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందన సభ



**కాకినాడ,మేజర్‌న్యూస్:** జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం సాయంత్రం విసి కాన్ఫరెన్స్ హాలు నందు గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్ (గేట్)-2024 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి ర్యాంకులు సాధించిన యుసిఇకె విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ఉపకులపతిప్రొ.జివిఆర్.ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్స్ ప్రొ.యువి.రత్నకుమారి, ప్రొ.కె.మీరా సాహెబ్‌లు విచ్చేయగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం. కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సాధనతోకృషిచేస్తేఉత్తమర్యాంకులు సాధించవచ్చునన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతోచదివినపుడుసునాయాసంగావిజయాన్ని అందుకోగలరన్నారు. యుసిఇకెలోని విద్యార్థులు గేట్-2024 పరీక్షల్లో జాతీయ స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గేట్ పరీక్షల్లో జాతీయ స్థాయిలో 10వ ర్యాంకు సాధించిన ఈసిఈ విభాగం విద్యార్థి వై.లక్ష్మీసాయి కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 30మంది, ఈఈఈ విభాగం నుండి 34మంది, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం నుండి 21మంది, ఈసిఈ విభాగం నుండి 65మంది, సిఎస్ఈ విభాగం నుండి 25మంది, కెమికల్ విభాగం నుండి 8మంది, పెట్రోలియం ఇంజనీరింగ్ విభాగం నుండి ఆరుగురుతో కలిసి మొత్తం 189కి పైగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ప్రశంసించి రాబోయే కాలంలో పోటీ పరీక్షలలో మరిన్ని ఉత్తమ ర్యాంకులుసాధించిజెఎన్‌టియుకెకీర్తిని ఇనుమడింపజేయాలన్నారు..ఈకార్యక్రమంలో విభాగాధిపతులు ప్రొ.కె.రవీంద్ర, ప్రొ.ఓ.శ్రీనివాసరావు, డా.బి.లీలాకుమారి, డా.కె.కృష్ణభాస్కర్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ విడిది గృహాన్ని ప్రారంభించిన కలెక్టర్ మాధవీలత



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కొవ్వూరు సబ్ కలెక్టర్ విడిది కార్యాలయాన్ని శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన నూతన గృహాన్ని జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ మాధవీలత శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లడుతూ ఇకపై ప్రజలకి అందుబాటులో ఉండే విధంగా సబ్ కలెక్టర్ విడిది కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్ కు అభినందనలు తెలియజేశారు. తొలుత కలెక్టర్ కు వేదపండితులు వేద మంత్రాలతో తోడ్కొని రావడం జరిగింది. పూజాది కార్యక్రమాలను నిర్వహించినా అనంతరము వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డివిజనల్ అధికారి జి. పరశురామ్, ఎ ఈ హౌసింగ్ చక్రవర్తి, ఏ వో కే.రవి విక్రమ్, సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిక్కవోలు దేవస్థానంల ఈవోగా భాస్కర్



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** దేవాదాయ శాఖకు చెందిన బిక్కవోలు గ్రూపు దేవస్థానంల కార్యనిర్వహణాధికారిగా ఏ.ఎస్.బి.జి.రామలింగం(భాస్కర్)నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ ఎం.రాంబాబు రెడ్డి ఇన్చార్జి హెూదాలో ఇక్కడ ఈఓగా పనిచేస్తున్నారు. దీంతో ఇంచార్జి ఈఓను తొలగించి భాస్కర్‌ను పూర్తిస్థాయి ఈవోగా నియమించారు. దేవాదాయశాఖ బిక్కఓలు గ్రూప్ దేవస్థానంలో కీలకమైనవి శ్రీలక్ష్మీగణపతి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానాలు. గతంలో ఇక్కడే ఈవోగా పనిచేసిన భాస్కర్ ఈ ఆలయాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. అయితే రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఆయనపై కొన్ని చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో భాస్కర్‌ను తిరిగి బిక్కవోలు గ్రూపు దేవస్థానంల కార్యనిర్వహణాధికారిగా నియమించారు. ఇంచార్జ్ ఈవో రాంబాబు రెడ్డి లక్ష్మీ గణపతి దేవస్థానం అర్చకులు శర్మకు నోటీసు ఇవ్వడం, అర్చకులు వినియోగించుకునే టాయిలెట్ ఎదురుగా ఆఫీసు కడతానని హెచ్చరించిన నేపథ్యంలో శుక్రవారం రాత్రి జాయింట్ కమిషనర్ విజయరాజు ఆలయానికి వెళ్లారు. దేవాదాయశాఖ కమిషనర్ రాము సత్యనారాయణ కూడా స్పందించారు.

జాయింట్ కమిషనర్ విజయరాజు పూర్తిస్థాయి విచారణ జరిపారు. ఎలాంటి కట్టడాలు చేపట్టవద్దని సూచించారు. అర్చకులపై వేధింపులు లేకుండా చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ, పురోహిత అర్చక సంఘాలు కమిషనర్ ను కోరిన నేపథ్యంలో కమిషనర్ సత్యనారాయణ ఆగమేఘాలపై జాయింట్ కమిషనర్ విజయరాజును విచారణకు ఆదేశించారు. అదేవిధంగా దేవాదాయశాఖ రాష్ట్ర సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ కూడా అర్చకులు, ఈవోతో మాట్లాడారు. ఎలాంటి కట్టడాలు ప్రస్తుతం చేపట్టవద్దని జాయింట్ కమిషనర్, కమిషనర్ నోటీసులో పెట్టి చర్యలు తీసుకోవాలని కూడా శ్రీకాంత్ సూచించారు. ఇదిజరిగి 24 గంటలు గడవకముందే ఈవో రాంబాబు రెడ్డిని ఇన్చార్జి హెూదా నుంచి తొలగించడంపై సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఈఓ అర్చకుడుని ఇబ్బంది పెట్టే పని చేసారు. అందుకే ఇలా జరిగిందంటూ రాష్ట్ర బ్రాహ్మణ సంఘాల ప్రతినిధులు ద్రోణంరాజు రవికుమార్, సిరిపురపు శ్రీధర్, డి.సాంబశివరావు,మామిళ్ళపల్లిఅయ్యప్ప,వడ్డాది గోపికృష్ణ, వెలువలపల్లి సూర్యప్రకాశ్రావు, ఇంద్రపాలెం దత్తు, ఖండవల్లి హనుమంతరావు తదితరులు పేర్కొన్నారు. భాస్కర్‌ను బిక్కవోలు గ్రూప్ దేవస్థానంల కార్యనిర్వహణాధికారిగా నియమించడం పట్ల ఈవోలు, అర్చకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దాతల సహకారంతో కంటి పరీక్ష, శస్త్రచికిత్స పరికరములు ఏర్పాటు

-కలెక్టర్ మాధవీలత



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రూ.20 లక్షలు ఖరీదు చేసే కంటి పరిక్ష మరియు శస్త్ర చికిత్స పరికరములు దాతల సహకారంతో అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత అన్నారు. శనివారం ఉదయం స్థానిక సామజిక ఆరోగ్య కేంద్రంలో "అప్తాలీక్ " కంటి చికిత్స యూనిట్ కు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ రానున్న రోజుల్లో కొవ్వూరులోనీ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కాంటారాక్ట్ వంటి ఆధునిక కంటి శస్త్ర చికిత్సలు అందుబాటులోకి తీసుకుని రావడం జరుగుతోందని, ఆ క్రమంలో దాతలు సహకారంతో రూ.20 లక్షల విలువైన పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సామజిక బాధ్యత లో భాగంగా డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జి . మనోహర్ ఈసారి ముందుకు వొచ్చి రూ.20 లక్షల ఖరీదైన వైద్య పరికరం అందచేసి ఎందరికో స్ఫూర్తిగా నిలిచారని అభినందించారు. ఈ సందర్భం గా ప్రసూతి వార్డు ను తనిఖీ చేసిన కలెక్టర్ వారితో మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఇక్కడ అందుతున్న వైద్య, అనుబంధ సేవలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రక్త హీనత అధిగమించేందుకు ఐరన్ పోషకాలు కలిగిన ఆహారం తప్పకుండా తీసుకోవాలి అని అన్నారు. కంటి వైద్యులు డా.శాంతి కమల, అనపర్తి డా. అశోక్ కుమార్ అధ్వర్యంలో కంటి శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు వైద్య అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, సహయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి , డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి .మనోహర్ , మెడికల్ సూపరింటెండెంట్, డా కే. సాయి కిరణ్, సూపరింటెండెంట్, కంటి వైద్యులు , డా.శాంతి కమల, సామాజిక ఆరోగ్య కేంద్రం కొవ్వూరు వైద్యులు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## కీలకపాత్ర బూత్ కన్వీనర్లదే

-గిడ్డి సత్యనారాయణ



**పి.గన్నవరం,మేజర్‌న్యూస్:** ఎన్నికల సమయంలో బూత్ కన్వీనర్లు కీలక పాత్ర పోషించాలని పి. గన్నవరం నియోజకవర్గ జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీల ఉమ్మడి కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ సూచించారు. ఈ మేరకు ఆయన పి. గన్నవరంలోని కోకోనట్ కళ్యాణ మండపం వద్ద జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి పార్టీ బూత్ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీల ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను, కూటమి ఏర్పాటు ఆవశ్యకతను గ్రామస్థాయిలో ప్రజలందరికీ బూత్ కమిటీ కన్వీనర్లు వివరించాలని సూచించారు. వీటితోపాటు 18 సంవత్సరాల పైబడిన వారందరికీ ఓటు హక్కును తప్పనిసరిగా నమోదు చేయించే విధంగా బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి కృషి చేయాలన్నారు. అదేవిధంగా గ్రామాలలో ఎక్కడైనా దొంగ ఓట్లు ఉన్నట్లయితే వాటిని గుర్తించి అధికారుల దృష్టికితీసుకువెళ్లాలనిగిడ్డి సూచించారు. ఈ మేరకు బూత్ కన్వీనర్‌కు శిక్షణ ఇవ్వడానికి వచ్చిన జనసేన పార్టీ కేంద్ర కార్యాలయ టీం సభ్యులను సత్యనారాయణ అభినందించి ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్, జనసేన పార్టీ మండలాల అధ్యక్షులు సాదనాల జేడీ, జే. ఎస్. ఆర్, నాయకులు తాటికాయల వెంకటేష్, తుందూరి బుజ్జి, యల్లమిల్లి చిట్టిబాబు, కొర్లపాటి ఢిల్లీ, అరుణ్, పాల్గొన్నారు.

## ఏది మార్పు..?

-బడి ఈడు పిల్లలు బడిలో కదా ఉండాలి..!




**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** ఏది మార్పు..! బడి ఈడు పిల్లలు బడిలో కదా ఉండాలి రోడ్లపై ప్లాస్టిక్ సీసాలు, పాత ఇనుప ముక్కలు, చిత్తు కాగితాలు వేరుకుంటూ రోడ్లపై బహిరంగంగా తిరుగుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు కేంద్ర రాష్ట్ర,ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నారు. కానీ ఎక్కడో ఒక చోట బాల కార్మికులు దర్శనం ఇస్తున్నారు. ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా, ఈపరిస్థితి ఎందుకు వస్తుంది. అధికారులు సూచిసూడనట్లు వ్యవరిస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందనే విమర్శలు లేకపోలేదు. బాలకార్మికులు ఎక్కడకనిపించినాచర్యలుతీసుకుంటే భయానికిలోనై బాలకార్మికుల వ్యవస్థ తగ్గుతుంది. చట్టాలు కఠినంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎక్కడ చూసినా కళ్ళముందు ఎంతోమంది బాలకార్మికులు రోడ్ల ప్రక్కన,చెత్త కుప్పల్లో ప్లాస్టిక్,సీసాలు వేరుతూ నిత్యం మనముందే కనిపిస్తున్నారు. ఈ ఫొటోలో ఉన్న(1 )ఒక పాపకు 11 సంత్సరాలు( 2) పాపకు 9 సంత్స రాలు,(3)బాబుకు 10 సంత్స రాలు,హెూటల్స్,ఫ్యాన్సీ, కిరాణా షాపుల్లో ఎక్కువగా కనిపిస్తున్నారు. ఏదిఏమైనా మార్పుకోసం ప్రయత్నిద్దాం.

## ప్రతీ ఒక్కరూ భాధ్యతగా ఓటు వేయండి

-ఓటు వేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత

-తహసీల్దార్&ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్



**వి.ఆర్.పురం,మేజర్‌న్యూస్ :** ఓటువేయడం ఓటు ఉన్న ప్రతిఒక్కరూ భాద్యతగా తీసుకోవా లని తహసీల్దార్& ఎగ్జిక్యూటివ్ మేజిస్టేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలియజేశారు. శనివారం వరరామ చంద్రాపురం,మండల పరిధిలోనిఅన్నవరం ,పెద్దమట్టపల్లి ,చింతరేగు పల్లి,గ్రామాల్లో ఓటు వినియోగంపై యువత లో ఆవేర్నె కోసం తీవ్రంగా ప్రత్నిస్తున్నామని ఆయన వివరించారు. పెద్దమట్టపల్లి విలేజ్ లో గేమ్స్ ఆడుతున్న యువతతో కొద్దిసేపు మాట్లాడారు. మండలంలో అన్నీ గ్రామాల్లో ప్రోగ్రామ్స్ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రవ్వా రామయ్య, ఆర్.ఐ, మడకం రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## రాజనీతిజ్ఞురాలు వంగా గీత పిఠాపురం నుంచి గెలవడం ఖాయం

-ఈసారి చలమలశెట్టి సునీల్ లోక్‌సభకు ఎన్నికవుతారు

-గొల్లప్రోలులో వైసిపి నాయకులు,కార్యకర్తల సమావేశంలో డాక్టర్ అనుసూరి పద్మలత



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలులో శుక్రవారం జరిగిన వైసీపీ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ బీసీ సంక్షేమ సంఘంజాతీయమహిళా అధ్యక్షురాలు డాక్టర్ అనుసూరి పద్మలత పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు డాక్టర్ పద్మలత పిఠాపురం అభ్యర్థి వంగా గీత, కాకినాడ పార్లమెంటు అభ్యర్థిచెలమలశెట్టి సునీల్‌ను కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గొల్లప్రోలు సమావేశంలో పిఠాపురం వైసీపీ అభ్యర్థి వంగా గీత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మలత ఏమన్నారంటే... ఎదిగినకొద్దీ వదగమని మొక్క నీకు చెపుతుంది. ఇది మొక్క విషయంలో చూశాం.. పాటలో విన్నాం. మరి ఇన్ని మంచి లక్షణాలు కలిగిన ఒకరిని ప్రత్యక్షంగాచూస్తున్నాం. ఆమెఒక నాయకురాలు కాదు. సేవకురాలు..రాజకీయ నాయకురాలు.. కానేకాదు.. ఆమెఒకరాజనీతిజ్ఞురాలు. ఆమెకు పార్టీ బాడ్జీతో సంబంధం లేదు. నియోజకవర్గంతో అసలే పని లేదు.. ఎక్కడకు వెళ్ళినా ఆమెకు ఆయాపార్టీ అధినేతలు అవకాశాలు కల్పిస్తారు. అలాగే ప్రజలు నీరాజనాలుపట్టడం పరిపాటి. ఆమె ఎవరో కాదు. ప్రజానాయకురాలు, రాజనీతిజ్ఞురాలు వంగా గీత. జెడ్పీటీసీగా ప్రస్థానం, జెడ్పీ చైర్మన్,దేశం అత్యున్నత స్థానం రాజ్యసభ మెంబర్, ఇక్కడ నుండే (పిఠాపురం) ఎమ్మెల్యే, భారతదేశ పార్లమెంటులో ( కాకినాడ నుంచి)మరలా ఎంపీ. మరలా ఇక్కడనుంచే (పిఠాపురం) ఎమ్మెల్యే. పేద మధ్య తరగతి ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్న మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈమెను మరలా పుట్టింటికి పంపారు. మరి మీ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి వంగాగీతని అసెంబ్లీకి,చలమలశెట్టి సునీల్ ని పార్లమెంటుకి పంపితే జగన్ మోహన్ రెడ్డి మరలా సీఎం అవుతారు. ప్రజాప్రతినిధిగా వంగా గీత చేసిన అభివృద్ధి పనులు అన్నీ ఇన్ని కావు. మైదాపూర్,గొర్సాలో రెండు అండర్ గ్రౌండ్ వంతెనలు, బడులు ,ఉప్పాడ గీతకాలనీ, ఈశ్వరుడిగుడి,రాముడుగుడి,బీసీ,ఎస్సీ ,కాపు కమ్యూనిటీ హాళ్ళు...ఇలా ఎన్నెన్నో...ఆమె చేసిన అభివృద్ధి పనులు. సముద్రతీరంలోపలికి చొచ్చుకు పోకుండా సాగర్ మాల, ఫిషింగ్ హార్బర్ కోర్టు, కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌లో వంగా గీత బ్లాక్, మెడికల్ కాలేజీ,ఈఎస్ఐ ఆసుపత్రి ఇలా వంగా గీత చేసిన అభివృద్ధి మన కళ్ళముందు కనిపిస్తుంటే ఆమెకు ఓటు వేయకుండా ప్రజలు ఎలా ఉండగలరు. అందుకే వంగా గీత పిఠాపురం ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం. ఆమెతోపాటు కాకినాడ పార్లమెంటు సభ్యుడుగా గెలిచి ఈసారి చలమలశెట్టి సునీల్ లోక్ సభలో అడుగుపెడతారని డాక్టర్ అనుసూరి పద్మలత వ్యాఖ్యానించారు. తన తండ్రి బొక్కా సూర్యారావు 40 సంవత్సరాల క్రితం గ్రామ పంచాయతీ ఆఫీసర్ గా చేసిన గొల్లప్రోలులో ఇలా అందరినీ కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని తెలిపారు.

## ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అనంతబాబు




**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండలంలో నర్సింగపేట గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనంత బాబు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక ఈ ఐదు సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్ గారు సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ ఒక్కరికీ లక్ష రూపాయల నుండి 2 లక్షల రూపాయల వరకు వారి వారి అకౌంట్లలో జమ అయ్యాయని, ఈ ముకునూరు సచివాలయంలో 15 కోట్ల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలందరికి లబ్ధి చేకూరింది అని తెలిపారు. అలాగే గ్రామాలలో కూడా తాగు నీరు అందించామని, రోడ్లు నిర్మించామని, స్కూళ్లను నాడు నేడు ద్వారా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని తెలిపారు. సచివాలయం వ్యవస్థను తీసుకొని వచ్చి, సచివాలయము, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్ల నూతన భవనాలను నిర్మించి సచివాలయ వ్యవస్థ సేవలను ప్రజలకు సేవలను అందుబాటు లోకి తీసుకొని వచ్చి, పాలనా వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకొని వచ్చామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో రంపచోడవరం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థినీ నాగులపల్లి ధనలక్ష్మిని, ఎంపి అభ్యర్థిని గుమ్మ తనూజ రాణి కి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తు పై వేసి, అఖండ మెజారిటీ తో గెలిపించి, జగన్ ని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకొందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్, జెసిఎస్ కన్వీనర్, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఇతర ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలుఅభిమానులు పాల్గొన్నారు.

## పి.మహేష్ కుమార్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు పి.మహేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం "ఎఫీషియంట్ అప్రోచస్ ఫర్ డిరైవింగ్ హై యుటిలిటీస్ ఫ్రం డేటా స్ట్రీమ్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. పి.మహేష్ కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని విజయనగరంలోని ఎంవిజిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈవిభాగంఅసోసియేట్‌ప్రొఫెసర్ డా.పి.శ్రీనివాస రావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## ఆరో తేదీ నుంచి విద్యార్థులకు పరీక్షలు

-ఎంఈఓ ప్రభాకర్ శర్మ



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** ఒకటి నుంచి 9వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు ఏప్రిల్ ఆరో తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయని ఎంఈఓ ప్రభాకర్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గం టల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 9వ తరగతి విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.15 వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 16తో పరీక్షలు పూర్తి అవుతాయని, మిగిలిన విద్యా ర్థులకు 19 వరకు పరీక్షలు ఉంటాయని ఎంఈఓ తెలిపారు.

సూర్య

తూర్పుగోదావరి
ఆదివారం
31 మార్చి 2024



# తెలుగుదేశం పార్టీలో చేరిన యువత

## - కండువా కప్పి ఆహ్వానించిన బండారు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో మొదటిసారి ఓటు వినియోగించుకునే ఆత్రేయపురం గ్రామానికి చెందిన పలువురు దళిత యువకులు తమ మొదటి ఓటు చంద్రబాబు నాయుడుకే అని మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాకి కిరణ్ బాబు, ఇసుకపట్ల పండు, కాకి దీపక్ కుమార్, బండి రాజశేఖర్, వీరెల్ల వీర్రాజు, పమ్మి రవిచంద్, వీరెల్ల గాబ్రియేల్, మొసలి ఉదయ్ కుమార్, పమ్మి రాందేవ్, గుత్తి ధర్మరాజు, పమ్మి సమ్యేల్రాజు, మొసలి శ్రీరాం, మొసలి శ్రీకాంత్, మొసలి దినేష్, వీరెల్ల నందకుమార్, పమ్మి విజయ్ రాజు, పమ్మి పవన్ కుమార్, మొసలి మున్నా, గురజా అనిల్ కుమార్, కాకి సుధాకర్, కాకి కృపావరం, కాకి దావీదు తదితరులు తెదేపాలో చేరారు. ఈ కార్యక్రమంలో తోటకూర సుబ్బరాజు, కప్పుల సునీల్, ముదునూరి సుబ్బరాజు, ముదునూరి రామబద్రిరాజు, సాగి చక్రవర్తివర్మ, కాకి సూరిబాబు మొదలగువారు పాల్గొన్నారు

# ఘనంగా శ్రీ సత్యదేవుని ప్రాకార సేవ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో శనివారం ఘనంగా ప్రాకార సేవ నిర్వహించారు. ముందుగా అర్చకులు సత్యదేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్ల ఉత్సవమూర్తులను వివిధ రకముల సుగంధ భరితమైన పుష్పాలతో అలంకరించి తిరుచ్చి వాహనంపై ఆశీనులు గావించి వేద పండితుల మంత్రోచ్ఛరణ, భక్తుల నామస్మరణతో మంగళ వాయిద్యాల నడుమ ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిణ గావించారు. ఈ ప్రాకార సేవా కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సూపర్డెంట్ కృష్ణప్రసాద్, ఏఈఓ దామోర కృష్ణారావు, పిఆర్ఓ విభాగం గణపతి మరియు దేవస్థానం సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు రూ.50 వేల మించి నగదు వెంట తీసుకుని వెళ్లరాదు

**-అటువంటి సందర్భాల్లో తగిన ఆధారాలు వెంట ఉంచుకోవడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి**

**-జిల్లాలో ఇప్పటి వరకు 13 మంది నుంచీ 23.44 లక్షలు సీజ్ చేసి, రూ.21.44 విడుదల చెయ్యడం జరిగింది**

**-పోస్టల్ బ్యాలెట్‌పై టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం**

**- జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఎన్నికల నియమావళి అమలు సమయంలో రూ.50 వేలకు మించి నగదు రూపంలో వెంట తీసుకుని వెళ్లరాదని,ఆయా సందర్భాల్లో ఖచ్చితంగా తగిన ఆధారాలను తనిఖీ బృందాలకు చూపాల్సి ఉంటుందనీ జిల్లా ఎన్నికల అధికారి డా కె. మాధవీలత పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చెయ్యడంతో పాటు వివిధ నోడల్ అధికారులను నియమించి, పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఆ క్రమంలో ఎమ్ సీ సి, సి విజిల్, ఎన్ కోర్, ఫిర్యాదులు, సువిధ బృందాలు, వివిధ న్యూస్ ఛానళ్ల, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలు పై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి పర్యటన నేపథ్యంలో నియోజక వర్గాల పరిధిలో తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లు, పోలీంగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు వరకు నియోజక వర్గాల స్థాయిలో పూర్తీ స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు అత్యవసర సేవలు అందించే శాఖలకు పోస్టల్ బ్యాలెట్ జారీ కోసం తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అమేరకు ఆయా విభాగాల నుంచి జాబితాను సిద్ధం చేసుకుని నిర్ణీత ప్రోఫార్మా లో నివేదిక అందజేయాలని ఆదేశించారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదుల నమోదు కోసం 1950 ట్రోల్ ఫ్రీ నెంబర్ తో పాటు గా జిల్లా స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ 1800- 425 - 2540 కలెక్టరేట్ లో ఏర్పాటు చెయ్యడం జరిగిందనీ , వీటితో పాటు గా సి విజిల్ యాప్ ద్వారా వస్తున్న ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. ఆయా ఫిర్యాదుల పరిష్కారము కోసం 24 / 7 మూడు షిఫ్ట్ లలో సిబ్బందిని , పర్యవేక్షణ అధికారిని నియమించినట్లు తెలిపారు. సి విజిల్ నామినేషన్ దాఖలు చేయడానికి మోడల్ నామినేషన్ పత్రాలని అందుబాటులో ఉంచాలని, వాటిపై అవగాహన కల్పించడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్వో లకి కలెక్టర్ మాధవీలత తెలియ చేశారు. సి విజిల్ యాప్ ద్వారా అందిన 27 ఫిర్యాదులలో18 వాటిపై చర్యలు తీసుకోగా, ఐదు ఉపసంహరించుకోవడం జరిగిందనీ, నాలుగు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు.ఎన్ కోర్ బృందాలు ద్వారా ఇప్పటి వరకు 13 మంది నుంచీ రూ. 23.44 లక్షలు సీజ్ చేసి, తగిన ఆధారాల మేరకు రూ.21.44 విడుదల చెయ్యడం జరిగిందనీ పేర్కొన్నారు. అందులో భాగంగా నియోజక వర్గాల వారీగా నిడదవోలు రూ.12.88 లక్షలు, రాజమండ్రి అర్బన్ రు.2.65 లక్షలు, గోపాలపురం రూ.4 లక్షలు, అనపర్తి రూ.1.06 లక్షలు, రాజమండ్రీ రూరల్ రూ. ఒక లక్ష, రాజానగరం రూ.1.85 లక్షలు సీజ్ చెయ్యగా తగిన ఆధారాలు చూపిన తదుపరి 11 మందికి సంబందించిన రు.23, 43,550 విడుదల చెయ్యడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ కి సంబందించిన 85 ప్లస్, దివ్యాంగుల, అత్యవసర సేవల తదితర ఓటర్ల కు చెందిన దరఖాస్తు విధానం, తీసుకోవలసిన ధృవీకరణ పత్రాలు, గెజిటెడ్ అధికారి నిర్థారణ తదితర అంశాలకి సంబంధించిన ఎన్నికల కమీషన్ జారీ చేసిన పట్టికలు, మార్గదర్శకాలు మేరకు ఆర్వో లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, ఇతర రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య ఉందా...?
# టోల్ ఫ్రీకి కాల్ చేయండి

**- ప్రజలకు కమిషనర్ సూచన**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రస్తుత వేసవిలో ఎక్కడైనా మంచినీటి సమస్య ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ జే.వెంకటరావు ప్రజలను కోరారు. వేసవి నీటి ఎద్దడి పై కార్పొరేషన్ ప్రత్యేక అధికారి,జిల్లా కలెక్టర్ జే.నివాస్ ఆదేశాల మేరకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేసవి నీటి ఎద్దడిపై జిల్లా కలెక్టర్‌తో శనివారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఈ మేరకు వాటర్ వర్క్ అధికారులకు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఎదురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4255 990 నెంబర్ కు కాల్ చేయాలని కమిషనర్ సూచించారు. సత్వరమే నీటి సమస్యను పరిష్కరించడంతోపాటు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తామని చెప్పారు. ప్రజలెవ్వరూ మంచినీటి కోసం ఇబ్బంది పడకుండా ఇప్పటికే అవసరమైన చర్యలు తీసుకున్నామన్నారు. రూ.1.28 కోట్ల ఖర్చుతో వేసవి కార్యాచరణను కూడా సిద్ధం చేశామని కమిషనర్ తెలియజేశారు.


# పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** పేదల పక్షపాతి జగన్మోహన్ రెడ్డి అని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు టికెట్లు ఇస్తే అసూయ పడుతున్న చంద్రబాబు పేదలను కించపరిచినట్లుగా మాట్లాడటం బాధాకరమని స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ జమ్మలమడక నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె నివాసంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఒక ట్రక్కు డ్రైవర్ కు ఎమ్మెల్యే టికెట్ జగన్మోహన్ రెడ్డి ఇస్తే తప్పేంటని చంద్రబాబుని ఆమె ప్రశ్నించారు. ఎప్పుడూ పెత్తందారుల చెంతే ఉన్న చంద్రబాబుకు పేద బడుగు బలహీన వర్గాలు పడరని ఆరోపించారు. ఇటీవల మా ట్రక్కు డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని జగనన్న పార్టీలో ఉంటే న్యాయం జరుగుతుంది అనే సంకల్పంతో జయహో రథసారథి డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రావడం జరిగిందని గుర్తు చేశారు.

# టీడీపీ-జనసేన-
# బీజేపీ కూటమి ని గెలిపించండి

**- జనసేన పార్టీ రాజోలు ఎమ్మెల్యే అభ్యర్థి వర ప్రసాద్**



**అమలాపురం, మేజర్ న్యూస్ :** అంతర్వేదిలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని, స్వామి వారి అశీస్సుల అనంతరం శనివారం జీఎం హరీష్ బాలయోగి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. రాజోలు నియోజకవర్గం, సఖినేటిపల్లి మండలం, అంతర్వేది నుండి ఎన్నికల ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో హరీష్ బాలయోగితో పాటు, జనసేన పార్టీ రాజోలు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వర ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరికీ సంక్షేమం అందేలా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో నడిపించడానికి తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి తోనే సాధ్యమన్నారు. రాజోలు నియోజకవర్గ పరిధి సఖినేటిపల్లిలో ప్రతి ఇంటికి వెళ్లి 6 గ్యారంటీల మేనిఫెస్టోను అందజేసి, వాటి గురించి వివరించారు. ప్రజల వెంటే ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తండ్రి జీఎంసి బాలయోగి ఆశయాలను నెరువేరుస్తానని మాటిచ్చారు. ఇంకొన్ని రోజుల్లో అరాచక పాలన పోయి ప్రజాపాలన వస్తుందని ధీమా వ్యక్తం చేసారు హరీష్ బాలయోగి.

# భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయాలి

**- కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను సమర్థవంతంగా అమలు చేయాలని కాకినాడ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జె.నివాస్ నోడల్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాబోయే సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ నోడల్ అధికారులకు సూచించారు.శనివారం కలెక్టరేట్‌లో జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకుని, విశ్వాసం పెంపొందించుకొని అందరూ ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించిన విధులను సజావుగా నిర్వర్తించాలన్నారు. ఇందుకోసం కావలసిన పరికరాలు, సామాగ్రిని సమకూర్చుకోవాలన్నారు. ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీచేసిన మాన్యువల్ పుస్తకాలను, సూచనలను, మార్గదర్శకాలను యథాతథంగా తప్పకుండా అనుసరించాలన్నారు. ప్రతిరోజు భారత ఎన్నికల సంఘం తాజాగా అనేక సంస్కరణలు, సూచనలు జారీ చేస్తుందని వాటిని దృష్టిలో పెట్టుకొని అమలు చేయాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం పనికి రాదని స్పష్టం చేస్తూ భారత ఎన్నికల సంఘం జారీ చేసిన సూచనలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చదువు కోవాలన్నారు. ఏదైనా సందేహాలు ఉంటే కలెక్టరేట్‌లోని ఎన్నికల విభాగాన్ని సంప్రదించాలన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి స్వీప్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని ఆయన అధికారులకు స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాలను ఓటరు తెలుసుకునే కార్యక్రమాన్ని బీఎల్వోలు పక్కాగా చేపట్టి ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా ప్రోత్సహించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను సీ విజిల్ యాప్ ద్వారా 24 గంటల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎఫ్ ఎస్ టి టీములు మూడు షిఫ్ట్ లలో నియమించాలని, ఒక వారం ఒక షిఫ్ట్ లో పనిచేసిన వారు రెండో వారంలో వేరే షిఫ్ట్ కి మార్చి ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సి-విజిల్ లో వచ్చే ఫిర్యాదులు పరిష్కరించేందుకు అధికారులు స్పెషల్ ఫోకస్ పెట్టాలని ఆయన సూచించారు. సువిధ యాప్ లో అభ్యర్థులు వివిధ రకాల అనుమతులు తీసుకునేందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల సక్రమ నిర్వహణకు సంబంధించిన అధికారులకు సరైన శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. శిక్షణ ఒక రోజంతా పూర్తిగా ఇవ్వాలని ఓటర్లు వచ్చి ఓటు ఏ విధంగా వేస్తారు, అధికారులు ఎవరెవరి పాత్ర ఏమిటి అనేది డెమో ద్వారా శిక్షణ ఇవ్వాలని మధ్యాహ్నం నుండి పోస్టల్ బ్యాలెట్ వినియోగము, ఓటును ఏ విధంగా వేయాలి ఏ కవర్ లో పెట్టాలి పూర్తి సమాచారం తెలిసే విధంగా శిక్షణ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి డి.తిప్పే నాయక్, సీపీవో పీ.త్రీనాథ్, డీఆర్డీఏ పీడీ కె.శ్రీరమణి, డ్వామా పీడి ఎ.వెంకటలక్ష్మి, డిపిఓ కె.భారతి సౌజన్య, జిల్లా ఆడిట్ అధికారి వై. సురేష్ బాబు, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ ఏ.మోహన్, జిల్లా పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున, డీఎస్ఓ ఎం.వి. ప్రసాద్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ అధికారి లక్ష్మి నారాయణ, డిసిహెచ్ఎస్ డాక్టర్ ఎస్.సప్న, ఏపిఎస్ ఆర్టిసి అర్ఎం శ్రీనివాసరావు, ఎన్ఐసి డిఐఓ సుబ్బారావు, కాకినాడ డిఎల్ డిఓ పినారాయణ మూర్తి, పెద్దాపురం డిఎల్ డివో కే.ఎన్.వి. ప్రసాదరావు, డ్వామా ఏపీడి లు భాను ప్రకాష్, పి.విజయ భాస్కర్, ఎన్నికల సూపరింటెండెంట్ జగన్నాథం, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు తిరిగి లేచాడని తెలియజేస్తూ రన్ ఫర్ జీసస్



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఏసుక్రీస్తు ప్రభువు పునరుద్దానుడైన శుభవార్తను ప్రజలకు చాటి చెప్పే కార్యక్రమంలో భాగంగా క్రైస్తవ సోదరులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని శనివారం ఉదయం చేపట్టారు. సామర్లకోట సిపిఎం స్కూల్ కాంపౌండ్ నుండి రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రారంభం కాగా పెద్దాపురం నియోజకవర్గ వైసిపి పార్టీ ఇంచార్జ్ దవులూరి దొరబాబు జెండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు సిబిఎం హై స్కూల్ గ్రౌండ్ నుంచి ప్రారంభించి లూథరన్ చర్చి, పోలీస్ స్టేషన్, పెన్షన్ లైన్, మెహర్ కాంప్లెక్స్, మఠం సెంటర్ మీదుగా స్టేషన్ సెంటర్ కు చేరుకొని ఆపై గాంధీబొమ్మ సెంటర్, బళ్లమార్కెట్, పాత ఎమ్మార్వో సెంటర్, ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి మీదుగా సెంటినరీ బాప్టిస్ట్ చర్చి వరకు పాటలు పాడుతూ,ఆయా కూడలి ప్రాంతాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం నాయకులు దవులూరి సుబ్బారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ వూబా జాన్ మోజేష్, క్రిస్టియన్ మైనార్టీ సంఘ నాయకులు మడికి మేరీ సోనియా, జానీ మోజెస్, సల్లూరి కళ్యాణ్, పిట్టా సత్యనారాయణ, పాలికి కుసుమ చంటిబాబు, మండల పాస్టర్ల అసోసియేషన్ నాయకులు ఎం సాల్మన్ రాజు, వి. జాన్, ఆర్ లాజరస్, చంటి పాస్టర్లు, విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా

**-మా ఊరికి మాటిచ్చి వచ్చా - అవినీతికి ఆస్కారం లేదు**

**-ఎమ్మెల్యే అభ్యర్థి లోతా రామారావు**



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నా మా ఊరికి మాటిచ్చి వచ్చా అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించి తీరుతానని రంపచోడవరం నియోజకవర్గ అభ్యర్థి లోతా రామారావు అన్నారు.శనివారం తెల్లవారిగూడెం,మొనకనపల్లి, గ్రామాల్లో జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్,మండల కార్యదర్శి సోయం చిన్నబాబు,ఆధ్వర్యంలో పర్యటించి అక్కడి పరిస్థితులు అడిగితేలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గండి పోశమ్మతల్లీ,బాపనమ్మతల్లీ ఆశీస్సులతో మీముందుకు వచ్చాను.ఆశీర్వదించండి ఐదేళ్లు మీఇంటి పెద్దగా సేవచేసే ఇవ్వండని ఆయన కోరారు.నాకు ఆస్తులువద్దు,కార్లుఅసలేవద్దు బంగాళాలు అసలు వద్దేవద్దు నియోజకవర్గమే నాకుఇల్లు,పార్టీ కార్యాలయాలే చాంబర్లు,అసెంబ్లీ నాకు దేవాలయమని నియోజకవర్గ ప్రజలే నాకు దేవుళ్ళని,ఆయన స్పష్టంచేశారు. ఆకలిఅయితే గంజి నీళ్లు త్రాగైనా ఉంటాను కానీ,అవినీతికి,డబ్బుకు కక్కుర్తిపడే నైజంలేదని,అవసరమైతే పార్టీ కార్యాలయంలోనే ఉంటాను ప్రజాసేవ చేస్తానని ఆయన చెప్పారు.ఒక్కసారి ఆలోచించండి అవకాశం ఇవ్వండని ఆయన అభ్యర్థించారు.రాష్ట్రంలోనే వెనుకబడిన నియోజకవర్గాల్లో రంపచోడవరం,ఒకటని అవకాశం ఇస్తేఅభివృద్ధి చేసి చూపిస్తానని కమ్యూనిస్టు(సి.పి.ఎం) బిడ్డా చెపుతున్నానని ఆయన అన్నారు.నాకు మందిమార్బలం అవసరంలేదు.సెక్యురిటీ అసలే అవసరంలేదని. మీరు అవకాశం ఇస్తే బస్ లోనే అసెంబ్లీకి వస్తానని,హామీ ఇచ్చారు. ఏ.సి.రూమ్ లు అవసరం లేదు. సోఫాసెట్స్ లగ్జరీ ఇల్లుకూడా వద్దని, ఉంటానికి ఒక రూమ్ చాలని ఆయన అన్నారు.ఈ సమావేశంలో తెల్లం కన్నారావు, తెల్లం శాంతి రాజు,తెల్లం కన్నమ్మ, వెట్టి చందర్ రావు, సొంది రాజయ్య, సొంది శంకరయ్య, సర్పంచ్ మారయ్య,నూనె నాగేశ్వరరావు, సవలం కన్నయ్య, బంగారు వినోద్,నూనె జోగారావు, నూనె రాజు, తదితరులు హాజరయ్యారు.

# ఉత్సాహంగా సాగిన రన్ ఫర్ జీసస్



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** దైవజనులు డి. వెంకట్ పాల్, రెవ. బి. విద్యాసాగర్, తలారి. విజయకుమార్, దైవజనురాలు. పరం జ్యోతి ప్రార్థనలు చేయగా డా. విజయలక్ష్మి , కో ఆర్డినేటర్, రెవ. డా. పురుషోత్తం దాస్ లంక రన్ ఫర్ జీసస్ జెండా ఊపి ప్రారంభించారు. కో.ఆర్డినేటర్. రెవ.డా.పురుషోత్తం దాస్ లంక తెలుపుతూ గత 13 స.లు గా ఈ కార్యక్రమం చేస్తున్నాము అని,యేసుక్రీస్తు మానవుల పాపము ల కొరకై సిలువ లో మరణించి, తిరిగి మూడవ వ ఈస్టర్ దినాన తిరిగి లేచిన సందర్భంగా , ఈ విషయాన్ని పెద్దాపురం పుర వీధులలో చాటిచెప్పడానికే ఈ రన్ ఫర్ జీసస్ ను చేస్తున్నాము అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ క్యాప్స్ ప్రతిభా స్కూల్స్ క్యారెస్పాన్డెంట్ మరియు చైర్మన్ యెస్.వి.వి. ప్రకాష్ 200 మందికి ఉచితంగా అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిషప్. డా. సి. బి. ఐ. సుకుమార్,రెవ. డా.పి.జాన్ ,రెవ.కె.సాల్మన్ రాజ్,రెవ.డా.జ్యోతి బాబు, పాస్టర్ .జోసెఫ్ కుమార్,పాస్టర్.దానియేలు లాజరస్,పాస్టర్ .చందు స్టీఫెన్, బ్రదర్.తలారి.విజయకుమార్, బ్రదర్.పల్లా. చిన్ని,బ్రదర్.ఇమ్మానియేల్ సహాయం, రెవ కె జిమ్స్ శ్రీనివాస్,రెవ.డా.మన్నా,, రెవ.డా.భాస్కర్ రావు, పాస్టర్ ,బి పౌల్,పాస్టర్.బి.రత్న రాజు, పాస్టర్ .సి.హెచ్. స్టీవెన్, పాస్టర్.నవీన్,పాస్టర్ జేసుదాస్, మరియు అనేక మంది పెద్దవారు,స్త్రీలు, యువత పాల్గొని దేవుని మహిమ పరిచి,సువార్త ప్రకటించి,ప్రార్థనలు, చేసి,పాటలు పాడి యేసయ్య ను మహిమ పరిచిరి.రెవ. డా. ఎన్. ఫిలిప్ రాజు, రెవ. కె. మార్క్ ప్రార్థన చేయగా,బిషప్. డా.సి.బి.ఐ. సుకుమార్ ఆశీర్వాదం తో కార్యక్రమం ముగిసింది.

# శ్రీ శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురంమండలంలోనితొలి తిరుపతి గా ప్రసిద్ధి చెందిన శ్రీ శృంగారవల్లభ స్వామి దేవస్థానమునకు భక్తులు శ్రీస్వామి వారిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఈ సందర్భం గా ఈవో వడ్డి శ్రీనివాస్ రావు తెలుపుతూ స్వామివారిని పుష్పాలతో అలంకరణ వైభవంగా చేయడమైనదని, ప్రత్యేక దర్శనం టిక్కెట్ల ద్వారా రూ 2,26,700/ మరియు అన్నదాన విరాళములు ద్వారా రూ 41,444/ మరియు కేశ ఖండన ద్వారా 8240/ తులాభారం ద్వారా 400 /శ్రీ స్వామి వారి కానుక ద్వారా రూ 251/ మొత్తం 3,38,655/ ఆదాయం సమకూరినదని తెలిపారు.దేవస్థానం తరుపున భక్తులకు ఉదయం పులిహొర, ప్రసాదం ఉచితంగా పంపిణీ చేయడమైనది. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలోఅన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు,పెద్దింటి నారాయణాచార్యులు మరియు గ్రామస్తులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీ సత్తిబాబు సత్తిబాబును పరామర్శించిన చిన్నయ్య దొర



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట మండల పరిషత్ అధ్యక్షులు సత్తిబాబు తండ్రి ఇటీవల కాలంలో మరణించడంతో ఆయన కుటుంబాన్ని వైసీపీ నాయకులు భారతమాత సేవా పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు గోరకపూర్ చిన్నయ్య దొరశనివారంపరామర్శించారు . మండలంలోని వేట్లపాలెం స్వగ్రామంలో ఉంటున్న ఎంపీపీ సత్తిబాబు కుటుంబాన్ని కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఎంపీపీ.బొబ్బరాడ సత్తిబాబు తండ్రి ఎర్రయ్య ఇటీవలమృతి చెందారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు లక్ష్మీ సత్యనారాయణ.. ప్రసన్న, ప్రత్తి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం మండల ఆర్యవైశ్య సంఘప్రమాణస్వీకారం మహోత్సవం జిల్లా ఆర్యవైశ్యంగా అధ్యక్షులు కంచర్ల బాబి ఆధ్వర్యంలో ఆత్రేయపురం వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది. అధ్యక్షులుగా పులవర్తి నాగేశ్వరరావు, ట్రెజరర్‌గా వెచ్చనాగవెంకటసుబ్రహ్మణ్యం, సెక్రటరీగా పేరూరి నాగేశ్వరరావు, మా ఇంటి సెక్రటరీగా ముత్తా రామకృష్ణ తదితరుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం మహోత్సవంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లు పాల్గొని సంఘ సభ్యులను అభినందించారు.

# వైస్సార్ పార్టీలోకి పితాని చేరిక



**అమలాపురం, మేజర్ న్యూస్ :** మేమంతా సిద్ధం బస్సుయాత్రలో తుగ్గలి వద్ద సీఎం వైయస్ జగన్ సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ముమ్మిడివరం జనసేన పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జి పితాని బాలకృష్ణచేరారు.ఆయనతోపాటు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సానబోయిన మల్లిఖార్జున్ తదితరులు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగావైస్సార్‌పార్టీఅధ్యక్షులువైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ కండువా వేసి అభినందించారు.ఈ సమావేశంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ ఉన్నారు.

# 10వ ఎపిఎన్ఎ వార్షిక రాష్ట్ర సమావేశం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ (ఎపిఎన్ఎ) రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చి 31వ తేదీన డాక్టర్ వై.కళ్యాణ్ చక్రవర్తి నియమితులైన తరువాత, 10వ ఎపిఎన్ఎ వార్షిక రాష్ట్ర సదస్సు మరియు కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ (సిఎంఈ) కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఎపి స్టేట్ నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ చిట్ల కిరణ్ ఒక ప్రకటనలో తెలియచేశారు. కాకినాడ ఐఎంఎ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రెస్ మీట్ సమయం ఉదయం 10.30 గంటలకు, నూతన అధ్యక్షుడు ఎన్నిక వేడుక ఉదయం 11 గంటలకు ఉంటుందన్నారు. ఇన్‌స్టాలేషన్ వేడుక జరిగిన వెంటనే వార్షిక రాష్ట్ర కాన్ఫరెన్స్ మరియు సిఎంఈ వుంటుందన్నారు. ఎపిఎన్ఎ ఎపి రాష్ట్ర అధ్యక్షుడు డా.పి.వి. మధుసూదన శర్మ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ముఖ్య అతిథిగా డాక్టర్ వైఎస్సార్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్సలర్ డా. కె. బాబ్జీ, విశిష్ట అతిథిగా ఎపి డిఎంఈ డాక్టర్ డిఎస్‌విఎల్ నరసింహం, ప్రత్యేక అతిథిగా ఎపి ఐఎంఎ అధ్యక్షుడు డా.జె.సి.నాయుడు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి.ఫణిందర్, డిఎం & హెచ్‌వో కాకినాడ, డాక్టర్ జె. నరసింహ నాయక్, గౌరవ అతిథిగా ఐఎంఎ కాకినాడ అధ్యక్షుడు డా. పవన్ కుమార్ మోకా, రామ్‌కోసా అధ్యక్షుడు డాక్టర్ ఎం.వి. ఆనంద్ విచ్చేస్తున్నారన్నారు.

సమావేశంలో వైద్య శాస్త్రంలో తాజా పురోగతి, వర్క్‌షాప్‌లు మరియు వృత్తిపరమైన అభివృద్ధికి అవకాశాలపై సెషన్‌లు ఉంటాయన్నారు. నెట్‌వర్కింగ్, నేర్చుకోవడం మరియు ఆరోగ్య సంరక్షణ నిపుణులలో జ్ఞానాన్ని పంచుకోవడం కోసం ఇది ఒక అద్భుతమైన వేదికగా పనిచేస్తుందని తెలిపారు.

# జిల్లా కలెక్టర్‌కు జె.నివాస్‌కు అభినందనలు తెలిపిన ఎపిఎన్జీవో అసోసియేషన్



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లాకు నూతన కలెక్టరుగా భాధ్యతలు స్వీకరించిన జె.నివాస్ ని ఎపిఎన్జీవో అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు గుద్దటి రామ మోహనరావు, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ, ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, కే.వి.ఎన్.వి.ప్రసాద్, ట్రెజరీ శాఖ సంఘం అధ్యక్షుడు పాము శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎన్.వీరబాబు, బి.శ్రీనివాసరావు, కాకినాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సత్తిరాజు, రామకృష్ణ కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలు గురించి కలెక్టర్ కి వివరించడం జరిగింది...కలెక్టర్ ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించడం జరిగినది.